క్లుప్తంగా

వీనులవిందుగా సినీ సంగీత విభావరి



పాత గుంటూరు: అమరావతి రోడ్డులోని అన్నదాన సమాజం ఆడిటోరియంలో ఆర్‌ఎస్ ఈవెంట్స్ వ్యవస్థాపకురాలు మునిపల్లె రమణి ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన సినీ సంగీత విభావరి వీనుల విందుగా సాగింది. ఎన్‌టీఆర్, ఏఎన్ఆర్ చిత్రాల్లోని పాటల్ని గాయకులు రమణి, షేక్ రసూల్ బాబు, వై. హేమమాలిని, పత్రి లలిత్‌బాబు ఆలపించి సంగీతాభిమానుల్ని అలరించారు. వీరికి ఆదామ్, విజయ్‌పాల్, బాలశౌరి, లక్ష్మణ్, మనోజ్ వాయిద్య సహకారం అందించారు. అనంతరం కళాకారుల్ని సత్కరించారు.

శ్రావ్యంగా శాస్త్రీయ సంగీత కచేరి



పాత గుంటూరు: లక్ష్మీపురంలోని శ్రీ త్యాగరాజ సాంస్కృతిక సంఘం ఆధ్వర్యంలో శ్రీ త్యాగరాజ కళా వేదికపై శనివారం చెన్నైకు చెందిన విద్వాన్ అభిలాష్ గిరిప్రసాద్ శాస్త్రీయ సంగీత గాత్ర కచేరి సంగీతాభిమాల్ని అలరించింది. సంఘ కార్యదర్శి నేతి విశ్వేశ్వరరావు నిర్వహణలో పలు వాగ్గేయకార కీర్తనల్ని శ్రావ్యంగా ఆలపించారు. వీరికి వయోలిన్‌పై విశ్వేష్ చంద్రశేఖర్, మృదంగంపై నేతి రామకృష్ణ, ఘటంపై డాక్టర్ కందుల అనిల్ కుమార్ వాయిద్య సహకారాన్ని అందించారు. అనంతరం కళాకారుల్ని సహాయ కార్యదర్శులు గిరిజాశంకర్, కృష్ణ కిశోర్ సత్కరించారు.

ట్రాక్టర్ డ్రైవర్‌పై కేసు నమోదు



పట్నంబజారు: పూటుగా మద్యం తాగి పట్టపగలు నగరంలో ట్రాక్టర్ డ్రైవర్ హల్‌చల్ చేసిన సంఘటన శనివారం చోటు చేసుకుంది. ట్రాఫిక్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం .. నిబంధనలకు విరుద్ధంగా శనివారం ఆంజనేయులు పూటుగా మద్యం తాగి కొరిటిపాడు సెంటర్ మీదుగా ఇష్టానుసారంగా డ్రైవ్ చేస్తూ కారును ఢీకొట్టాడు. ఈ క్రమంలో కారు వెనుక అద్దాలు పూర్తిగా ధ్వంసం అయ్యాయి. అయితే, ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదు. నిందితుడ్ని వెంబడించి పట్టుకున్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించి మద్యం తాగినట్లు పోలీసులు నిర్ధారించారు. కేసు నమోదు చేసి కోర్టులో హాజరు పరుస్తునట్లు తెలిపారు.

ద్విచక్ర వాహనం ఢీకొని వ్యక్తి మృతి

పెదనందిపాడు: ద్విచక్ర వాహనం ఢీకొని వ్యక్తి మృతి చెందిన ఘటన మండల పరిధిలోని జరుగులవారిపాలెంలో శనివారం చోటుచేసుకుంది. ఎస్ఐ అబ్దుల్ రెహమాన్ తెలిపిన వివరాలు.. గ్రామానికి చెందిన వి.పూర్ణ చంద్రరావు(65) పాలు తీసుకొచ్చేందుకు రోడ్డుపై వచ్చాడని పొన్నూరు నుంచి చిలకలూరిపేట వైపు వెళుతున్న ద్విచక్ర వాహనం ఢీ కొట్టడంతో తలకు బలమైన గాయం అయ్యిందని, క్షతగాత్రుడిని 108లో నరసరావుపేట ఆస్పత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుని భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు.

పుసులూరులో వ్యక్తి..

పుసులూరులో వ్యక్తి మృతి చెందిన ఘటనపై స్థానిక పోలీసు స్టేషన్‌లో కేసు నమోదు అయింది. ఎస్ఐ అబ్దుల్ రెహమాన్ తెలిపిన వివరాలు.. గ్రామానికి చెందిన షేక్ ఇసాముద్దీన్(42) చిల్లర దుకాణం నిర్వహిస్తూ జీవనం సాగిస్తుండేవాడని, ఆరోగ్య సమస్యలతో బాధ పడుతుండేవాడని, భార్య పిల్లలను తీసుకుని పుట్టింటికి వెళ్లిన సమయంలో శుక్రవారం రాత్రి ఎలుకల మందు తిన్నాడని, ఇది గమనించిన కుటుంబ సభ్యులు ఆస్పత్రికి తీసుకెళ్లగా అప్పటికే మృతి చెంది ఉన్నాడని తెలిపారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు శనివారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు.

సాక్షి
సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
(గుంటూరు ఈస్ట్)
90109 57733
Office mail : sakshigntadvt@gmail.com

కల్యాణ మండప నిర్మాణానికి శంకుస్థాపన



శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే ముస్తఫా, ఆలయ కమిటీ సభ్యులు

పట్నంబజారు: ఎమ్మెల్యే షేక్ మొహమ్మద్ ముస్తఫా శనివారం శివనాగరాజు కాలనీలోని శ్రీ శివనాగేంద్ర స్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించనున్న కల్యాణ మండప నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ దైవ చింతన కలిగి ఉండాలని సూచించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యేను దుశ్శాలువ, పూలమాలలతో సత్కరించి తీర్థప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో 54వ డివిజన్ కార్పొరేటర్ మల్లవరపు రమ్య, వైఎస్సార్ సీపీ నేతలు అగ్గిపెట్టి రాజు, ఆలయ కమిటీ సభ్యులు నాగరాజు, చిరంజీవి, గురవయ్య, శివ పాల్గొన్నారు.

నేడు మాస్టర్‌మైండ్స్ ప్రతిభా పురస్కారాలు

గతంలో పురస్కారం పొందని విద్యార్థులకే పరిమితం



మట్టుపల్లి మోహన్

గుంటూరు ఎడ్యుకేషన్: గుంటూరు నగరపాలకసంస్థ పరిధిలో పదో తరగతి పబ్లిక్ పరీక్ష ఫలితాల్లో వివిధ విద్యాసంస్థల నుంచి ప్రతిభావంతులుగా నిలిచిన విద్యార్థులకు ఆదివారం ప్రతిభా పురస్కారాల్ని బహూకరిస్తున్నట్లు మాస్టర్‌మైండ్స్ విద్యాసంస్థల అడ్మిన్ అడ్వైజర్ మట్టుపల్లి మోహన్ తెలిపారు. బ్రాడీపేటలోని సంస్థ కార్యాలయంలో శనివారం ఆయన మాట్లాడారు. 10వ తరగతి స్టేట్, ఐసీఎస్ఈ సిలబస్‌లలో 550కి పైగా మార్కులు సాధించిన విద్యార్థులతో పాటు సీబీఎస్ఈ సిలబస్‌లో 450కి పైగా మార్కులు సాధించిన విద్యార్థుల్ని సత్కరించి, నగదు బహుమతి అందజేయనున్నట్లు తెలిపారు. ఆదివారం సాయంత్రం 5 గంటలకు బ్రాడీపేట 3/7లోని మాస్టర్‌మైండ్స్ పవన పుత్ర క్యాంపస్‌లో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమానికి హాజరయ్యే విద్యార్థులు ముందుగా పేర్లు నమోదు చేసుకుని, తల్లిదండ్రుల సహా హాజరుకావాలని ఆయన సూచించారు. విద్యార్థులు తమ వెంట ఆధార్ కార్డు, టెన్త్ మార్కుల జాబితా ఇంటర్నెట్ కాపీ తీసుకురావాలని సూచించారు. విద్యార్థులకు ప్రతిభా పురస్కారాల సర్టిఫికెట్‌తో పాటు జ్ఞాపిక, నగదు బహుమతి అందజేస్తామని తెలిపారు. గత నెల 25న నిర్వహించిన ప్రతిభా పురస్కార కార్యక్రమానికి హాజరుకాని విద్యార్థులే ఆదివారం జరిగే కార్యక్రమానికి రావాలని ఆయన స్పష్టం చేశారు. పేర్ల నమోదుకు 92487 22218, 89781 80847 నంబర్లలో సంప్రదించాలని సూచించారు.

యమహా బ్లూ స్క్వేర్ షోరూం ప్రారంభం



షోరూంను ప్రారంభిస్తున్న డైరెక్టర్ కవై హిదేపుమి, జోనల్ హెడ్ మోహన్‌రాజా

పాత గుంటూరు: అమరావతి రోడ్డులో లెగస్సీ మోటార్స్ 163వ యమహా బ్లూ స్క్వేర్ నూతన షోరూం శనివారం ప్రారంభమైంది. ముఖ్య అతిథులుగా వైఎంఐఎస్ డైరెక్టర్ కవై హిదేపుమి, జోనల్ హెడ్ మోహన్‌రాజా పాల్గొని, జ్యోతి ప్రజ్వలన చేసి షోరూంను ప్రారంభించారు. ఈ సందర్భంగా లెగస్సీ మోటర్స్ ప్రొప్రయిటర్ గుత్తా చక్రధర్ మాట్లాడుతూ గుంటూరు జిల్లాలోనే మొట్టమొదటి యమహా బ్లూ స్క్వేర్ షోరూమని పేర్కొన్నారు. ప్రజలకు ప్రపంచస్థాయి మోటార్ సైకిళ్లు, స్కూటర్లు షోరూంలో లభిస్తాయని తెలిపారు. కార్యక్రమంలో పయనీర్ గ్రూప్ ఆఫ్ కంపెనీల చైర్మన్ చుక్కపల్లి రమేష్, యమహా ప్రాంతీయ బృందం, అధికారులు, వినియోగదారులు పాల్గొన్నారు.

బోధన నైపుణ్యాల్ని మెరుగుపరుచుకోవాలి



సమావేశంలో మాట్లాడుతున్న జ్యోత్స్నకుమారి

గుంటూరు ఎడ్యుకేషన్: డిగ్రీ స్థాయిలో ఆంగ్ల మాధ్యమంలో బోధనా నైపుణ్యాల్ని అభివృద్ధి పరచుకోవాలని ప్రభుత్వ మహిళా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.ఆర్. జ్యోత్స్నకుమారి సూచించారు. సాంబశివపేటలోని కళాశాలలో ఆంగ్లంలో బోధనపై కళాశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో డిగ్రీ కళాశాలల్లో పని చేస్తున్న అధ్యాపకులకు నిర్వహించిన ఆరు రోజుల శిక్షణ శనివారం ముగిసింది. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 18 నోడల్ రీసోర్స్ సెంటర్లలో ఆంగ్ల మాధ్యమ బోధనతో పాటు ట్రెనింగ్ ఆఫ్ ట్రెయినర్స్ కార్యక్రమంలో భాగంగా మొదటి బ్యాచ్‌లో 69 మంది అధ్యాపకులకు, ఏడుగురు మాస్టర్ ట్రెనర్లకు మహిళా కళాశాలలో శిక్షణ కల్పించినట్లు తెలిపారు. ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ విధానాల్లో శిక్షణ ఇచ్చినట్లు పేర్కొన్నారు.

పెరియార్-సమకాలీనత సదస్సు కరపత్రాల ఆవిష్కరణ



కరపత్రాన్ని ఆవిష్కరించిన విల్సన్

తెనాలి: మతాలు, కులాలుగా ప్రజలు విడిపోతున్న ప్రస్తుత పరిస్థితుల్లో పెరియార్ ఆలోచనలు సమాజానికి చాలా అవసరమని పెరియార్-అంబేడ్కర్-పూలే-జాషువా ఫౌండేషన్ చైర్మన్ బత్తుల విల్సన్ పేర్కొన్నారు. పెరియార్ ఆలోచనలు, సిద్ధాంతాలను నేటి తరానికి పరిచయం చేయాలనే ఉద్దేశంతో పెరియార్-సమకాలీనత సదస్సులను ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో నిర్వహిస్తున్నట్టు చెప్పారు. ఈ క్రమంలో ఈ నెల 16న హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఉదయం 10 గంటలకు జరిగే సదస్సును జయప్రదం చేయాలని కోరారు. సదస్సుకు జన సమీకరణ పర్యటనలో భాగంగా శనివారం తెనాలి వచ్చిన ఆయన, స్థానిక తెనాలి రామకృష్ణకవి కళాక్షేత్రం ఆవరణలో సదస్సు కరపత్రాన్ని ఆవిష్కరించారు. లౌకికవాదం ప్రమాదకర పరిస్థితుల్లో ఉన్న నేటికాలంలో కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. పట్టణ రంగస్థల కళాకారుల సంఘం ఉపాధ్యక్షుడు ఆరాధ్యుల కన్నా, పిట్టు కోటేశ్వరరావు, కె.రవికుమార్, దేవరపల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

కౌలు రైతులను సచివాలయ పరిధిలోనే గుర్తించాలి

తెనాలి: కౌలు రైతులను గ్రామ సచివాలయ పరిధిలోనే అధికారులు గుర్తించి, గ్రామ సభల ద్వారా పంటసాగు హక్కు పత్రాలను ఇవ్వాలని కౌలు రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వై.రాధాకృష్ణ ప్రభుత్వాన్ని కోరారు. ఈ నెల 7న నెల్లూరులో ప్రారంభమైన కౌలు రైతు సంఘం ప్రచార యాత్ర శనివారం పట్టణంలోని అయితానగర్‌కు చేరుకుంది. మహిళా పాడి రైతులు, కౌలు రైతులు జాతకు స్వాగతం పలికారు. రైతు సంఘ నేత ములకా శివ సాంబిరెడ్డి అధ్యక్షత వహించిన సభలో రాధాకృష్ణ మాట్లాడుతూ, కౌలు రైతుల చట్టంలో భూమి యజమాని సంతకం చేయాలనే నిబంధన విధించటంతో కౌలు రైతులు నష్టపోతున్నారని చెప్పారు. యజమానులు అంగీకార పత్రంపై సంతకం చేయకపోవటంతో కౌలు రైతులకు గుర్తింపు కార్డులు రావటం లేదని పేర్కొన్నారు. వ్యవసాయ రంగంలో 70 శాతం కౌలు రైతులేనని, 15 లక్షలమందికి భూమి లేదని వెల్లడించారు. భూమి లేని కౌలు రైతులందరికీ కులంతో నిమిత్తం లేకుండా పెట్టుబడి సాయం రూ.25 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కౌలు రైతుల సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 11, 12 తేదీల్లో కృష్ణాజిల్లా తోట్లవల్లూరు నుంచి మంగళగిరి సీసీఎల్ఏ వరకు పాదయాత్రలో కౌలు రైతులు పాల్గొనాలని కోరారు. కౌలు రైతుల సంఘం జిల్లా కార్యదర్శి బి.శ్రీనివాసరావు, రాష్ట్ర నాయకులు జి.లక్ష్మీపతి, ముద్దన సాంబశివరావు, మేకల చిట్టిబాబు, జెట్టి బాలరాజు, యోగేశ్వరరావు, వేజండ్ల తబిత, వి.నాగేశ్వరరావు, తెనాలి శాంతకుమారి, కూచిపూడి శకుంతల, మేకల రజని, అత్తోట కమలమ్మ, మేకల కళావతి తదితరులు పాల్గొన్నారు.

15 నుంచి యోగా వారోత్సవాలు

బజరంగ్ ఫౌండేషన్ సీఈవో అంబటి మురళీకృష్ణ



కొరిటిపాడు(గుంటూరు): బజరంగ్ జగన్నామ సంక్షేమ సంవత్సరంలో భాగంగా ఈ నెల 15 నుంచి 21వ తేదీ వరకు 'యోగా వారోత్సవాలు' నిర్వహించనున్నట్లు బజరంగ్ ఫౌండేషన్ సీఈవో అంబటి మురళీకృష్ణ చెప్పారు. పట్టాభిపురంలోని బజరంగ్ కార్యాలయంలో శనివారం ఆయన మాట్లాడారు. క్రమం తప్పకుండా అభ్యాసం ఉంటే ఏ రంగంలోనైనా రాణించడం, ప్రావీణ్యం సంపాదించడం సాధ్యపడుతోందని తెలిపారు. శారీరక ఆరోగ్యానికి ఎంతో మేలు చేయడంతో పాటు మానసిక వికాసానికి, ఒత్తిడిని జయించేందుకు యోగా దోహదపడుతుందన్నారు. భారతీయ సంప్రదాయ ఆరోగ్య పరిరక్షణ సూత్రాల్ని గౌరవిస్తూ, నిత్యం యోగ సాధన చేస్తూ, స్ఫూర్తిదాయకమైన జీవన విధానాన్ని అవలంబిస్తున్న ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్‌మోహన్‌రెడ్డి అడుగుజాడల్లో నేటి యువతరం ఆదర్శవంతమైన జీవన విధానాన్ని అనుసరించాలని ఆయన సూచించారు. అద్భుతమైన పాలన రీతుల్లో ప్రజా సంక్షేమ కార్యక్రమాల్లో సంతృప్త స్థాయిల్ని సాధిస్తున్న సీఎం జగనన్న మార్గదర్శకత్వంలో ప్రజల జీవన ప్రమాణ స్థాయిల్లో అత్యుత్తమ స్థాయిని సాధించాలన్న ఆకాంక్షతో బజరంగ్ ఫౌండేషన్ యోగా వారోత్సవాల్ని నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ నెల 15న ఆచార్య పతంజలి గురు పూజ, 16న ఆచార్య తిరుమలై కృష్ణమాచార్య, 17న ఆచార్య కృష్ణ పట్టాభి, 18న ఆచార్య కె.ఎస్.అయ్యంగార్, 19న ఆచార్య వి.నానమ్మాల్, 20న ఆచార్య శివానంద, 21న ఆచార్య సద్గురు జగ్గీ వాసుదేవ్ గురు పూజలు నిర్వహించనున్నట్లు వివరించారు. ప్రతి రోజు ఉదయం 5.30 గంటలకు యోగా శిక్షణ, 7 గంటల నుంచి 8 గంటల వరకు ప్రతి ఒక్కరికీ ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి, అనంతరం యోగా అమృతాహారం అందజేస్తామని తెలిపారు. ప్రతి ఒక్కరూ అర్హులని, వెంటనే పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు. కార్యక్రమాలకు వేదికగా పట్టాభిపురంలోని బజరంగ్ క్యాంపస్ ఉంటుందని ఆయన వెల్లడించారు. పేర్ల నమోదు రిజిస్ట్రేషన్ కోసం 9154428858, 9063063943 నంబర్లలో సంప్రదించాలని తెలిపారు.

షుగర్ చికిత్సపై పరిశోధనలో నాదెండ్లకు డాక్టరేట్



నాదెండ్ల రామారావును అభినందిస్తున్న చలపతి విద్యాసంస్థల అధినేత వైవీ ఆంజనేయులు

గుంటూరు రూరల్: సిటాగ్లిప్టిన్, సిమ్వాస్టాటిన్ కలయికను టైప్- 2 మధుమేహ వ్యాధి చికిత్సకు ఉపయోగించే విధానంపై చేసిన పరిశోధనకు తనకు భారత ప్రభుత్వ పేటెంట్ కార్యాలయం పేటెంట్‌ను మంజూరు చేసిందని చలపతి ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ నాదెండ్ల రామారావు తెలిపారు. శనివారం నగర శివారుల్లోని లాంలోని కళాశాలలో అభినందన సభ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ నావెల్ యూవీ స్పెక్ట్రోస్కోఫిక్ అప్రోచ్ ఫర్ క్యాంటిఫికేషన్ ఆఫ్ సిమ్వాస్టాటిన్ అండ్ సిటాగ్లిప్టిన్ ఇన్ బల్క్ అండ్ ఫార్మాస్యూటికల్ ఫార్మలేషన్ అనే అంశంపై నిర్వహించిన పరిశోధనకు ఈ పేటెంట్‌ను తనకు ఇవ్వటం జరిగిందన్నారు. ఈ పేటెంట్ 20 సంవత్సరాల వ్యవధి కలిగి ఉంటుందన్నారు. రక్తంలోని అధిక కొవ్వుల స్థాయినుంచి చికిత్స చేయటానికి ఇది సరైన ఆహారంతో పాటు ఉపయోగించటం జరుగుతుందని చెప్పారు. ఈ ఔషధ గుండెపోటు, స్ట్రోక్ వంటి రక్తనాళాలు మూసుకుపోవటం వచ్చే సమస్యలను నివారించటంలో సహాయపడుతుందని తెలిపారు. ప్రస్తుతం ఇటువంటి చికిత్సలు అధిక ఖర్చుతో కూడుకుని ఉన్నాయని ఈ పరిశోధన ఫలితంగా తక్కువ ఖర్చుతో చికిత్సను చేయవచ్చని తెలిపారు. ఈ కలయికలో ఉన్న ఔషధంపై 4 ఆవిష్కరణలు పరిశోధనలు జరిపినా ఈ పరిశోధన వైవిధ్య భరితంగా సరళతరంగా ఉడటం వల్ల పేటెంట్ ఆమోదం పొందిందన్నారు. చలపతి ఫార్మసీ కళాశాల ఇప్పటికే 37 పేటెంట్స్ పబ్లిష్ అవ్వగా మూడు పేటెంట్స్ ఆమోదించి మంజూరు చేయటం జరిగిందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పేటెంట్ పొందిన ప్రిన్సిపాల్‌ను చలపతి విద్యాసంస్థల అధినేత వైవీ ఆంజనేయులు, అధ్యాపకులు ప్రత్యేకంగా అభినందించారు.

అలరించిన శాస్త్రీయ సంగీత కచేరీ



కచేరీ చేస్తున్న అయ్యగారి సత్యప్రసాద్ బృందం

పాత గుంటూరు: బృందావన్ గార్డెన్స్ శ్రీ వేంకటేశ్వరస్వామి దేవాలయం అన్నమయ్య కళావేదికపై గాయత్రీ మహిళా సంగీత సన్మండలి ప్రధాన కార్యదర్శి ఎం.వై.శేషురాణి ఆధ్వర్యంలో శనివారం విద్వాన్ అయ్యగారి సత్యప్రసాద్ శాస్త్రీయ సంగీత కచేరీ అలరించింది. డాక్టర్ ఎం. సుమిత్ర, డాక్టర్ ఎం. శ్రీధర్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. శ్రీ త్యాగరాజస్వామి కృతులు, అనేక వాగ్గేయకార కీర్తనలను కీబోర్డుపై సత్యప్రసాద్ శ్రావ్యంగా పలికించి ప్రేక్షకుల్ని అలరించారు. ఆయనకు వీణపై విదుషి అయ్యగారి రాజ్యలక్ష్మి, మృదంగంపై కె.యోగేష్, ఘటంపై బుద్ధవరపు మారుతీ రఘురామ్ వాయిద్య సహకారాన్ని అందించారు. ముఖ్య అతిథిగా హిందూ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ కె.వి.దుర్గాప్రసాద్ పాల్గొని కళాకారుల్ని సత్కరించారు. కార్యక్రమాన్ని సంస్థ ఉపాధ్యక్షురాలు మాధవపెద్ది మీనాక్షి , పాటిబండ్ల లలిత, డాక్టర్ రాజరాజేశ్వరి, కోశాధికారి విజయలక్ష్మి, కార్యదర్శి మంగాదేవి పర్యవేక్షించారు.

పాత పెన్షన్‌ను పునరుద్ధరించాలి: ఎస్టీయూ

గుంటూరు ఎడ్యుకేషన్: పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని ఎస్టీయూ రాష్ట్ర పూర్వ అధ్యక్షుడు సీహెచ్. జోసఫ్ సుధీర్‌బాబు ప్రభుత్వాన్ని కోరారు. కంకరగుంటలోని ఎస్టీయూ భవన్‌లో శనివారం జరిగిన ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి, పాత పెన్షన్‌ను పునరుద్ధరించాలనే డిమాండ్‌తో ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్లను కలుపుకుని ఉద్యమిస్తామని తెలిపారు. సమావేశంలో జిల్లా అధ్యక్షుడు గేరా మోహనరావు, ప్రధాన కార్యదర్శి చందా నరసింహారావు పాల్గొన్నారు.

ఏపీటీఎఫ్ సభ్యత్వ నమోదు

గుంటూరు ఎడ్యుకేషన్: నగరంపాలెంలోని ఏపీటీఎఫ్ (1938) జిల్లా కార్యాలయంలో శనివారం సంఘ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని సీనియర్ నాయకుడు సుబ్బారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓపీఎస్‌కు జీపీఎస్ ప్రత్యామ్నాయం కాదని, పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని కోరారు. రాష్ట్ర పరిధిలో ఉన్న విద్యను తన చేతుల్లోకి తీసుకున్న కేంద్రం అశాస్త్రీయ అంశాల్ని ఎన్‌సీఈఆర్టీ సిలబస్‌లో ప్రవేశపెట్టడం తగదని ఖండించారు. సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కె. నరసింహారావు మాట్లాడుతూ పాఠశాలలు తెరిచే నాటికి విద్యార్థులకు పూర్తిస్థాయిలో పాఠ్య పుస్తకాలు సరఫరా చేయాలని కోరారు. సమావేశంలో నాయకులు విజయానంద్, జి. వేళాంగిణిరాజు, మేకల సుబ్బారావు, ఎం.వి. ప్రసాద్, పి. రమేష్, ఎం.శివశంకరరావు పాల్గొన్నారు.

మహిళ అదృశ్యం

గుంటూరు ఈస్ట్: మహిళ అదృశ్యంపై నగరంపాలెం పోలీసులు కేసు నమోదు చేశారు. ఏటీ అగ్రహారంలో నివాసం ఉండే ఓ కుటుంబానికి చెందిన 21 సంవత్సరాల మహిళ శుక్రవారం ఇంట్లోంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. ఆమె ఆచూకీ కోసం వెతికిన కుటుంబ సభ్యులు, కనిపించకుండా పోయినట్లు నిర్ధారించుకుని శనివారం పోలీసులకు ఫిర్యాదు చేశారు.

యువకుడి అదృశ్యంపై అరండల్‌పేట పోలీసులు కేసు నమోదు చేశారు. భారత్‌పేట 8వ లైనులో నివాసం ఉండే ధనలక్ష్మి కుమారుడు 19 సంవత్సరాల సాత్విక్ శుక్రవారం ఇంట్లోంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. ఆచూకీ కోసం వెతికి కనిపించకుండా పోయినట్లు నిర్ధారించుకున్న కుటుంబ సభ్యులు శనివారం పోలీసులకు ఫిర్యాదు చేశారు.

శ్మశాన వాటికలో గుర్తు తెలియని మృతదేహం

చేబ్రోలు: స్థానిక శ్మశానవాటికలో గుర్తు తెలియని మృతదేహాన్ని శనివారం పోలీసులు గుర్తించారు. ఎంపీడీఓ కార్యాలయం వెనుక ఉన్న శ్మశానవాటికలో సుమారు నాలుగు రోజుల క్రితం మరణించిన గుర్తు తెలియని వ్యక్తి మృతదేహ ఉన్నట్లు పోలీసులకు స్థానికులు సమాచారం ఇచ్చారు. సుమారు 50 వయసు కలిగిన వ్యక్తి క్రిమి సంహారక మందు తాగి ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. మృతదేహం సమీపంలో పురుగు మందు డబ్బా, వాటర్ బాటిల్ సిగిరెట్ ప్యాకెట్లు, గళ్ల చొక్కా ఉంది. వ్యక్తి ఆచూకి కోసం దర్యాప్తు గాలింపు చేస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టంకు తరలించారు.

KANNA SCHOOLS REQUIRE
★ Teachers for all Classes and Subjects (Higher & Lower)
★ Physical Sciences and Social Faculty for Higher Classes.
★ Resumes to be Sent to Whatsapp No.
9440644248
★ Railpet ★ Vallurivari Thota ★ R.T.C. Colony ★ Gunturuvari Thota ★ Old Guntur ★ Guntur.

GUNTUR
OXFORD
INTERNATIONAL SCHOOL
KG to 10th ★ CBSE ★ Affiliation No. 130714
Coaching for : IIT - JEE, NEET...
Scholarships for Top students
- WORLD CLASS INFRASTRUCTURE -



Amaravathi Road, Opp. ID Hospital, Nagaralu, GUNTUR.
Ph : 98851 80175, 88866 75067
World Class Facilities & Faculty....
Email : oxfordcbse.guntur@gmail.com
PAVAN ADS